Regd No. H. 4679 / N. 3813

విడిపత్రిక అణా ౧

103017

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు అర్థవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైద్రాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౫ స్వభాను శ్రావణ శు॥ ౭ (౨-౧౧-౧౩౫౨ ఫ) సోమవారము ● సంచిక ౨౭

మాగ్రంథాలు

౧ ఉద్యమ విషాదము
వెల ౪ అణాలు.

౨ యోగాఖ్యానము
వెల ౪ అణాలు

గోలకొండ పత్రికాలయం.

ఆహారసమస్య పరిష్కారానికి సరియైనమార్గం

"ఆహార మెట్లుదొరకును"

[ఉర్దు భాషలో] వెల 0-6-0
మాడరన్ బుక్ డిపో
సుల్తాన్‌బజారు, హైదరాబాదు.

కాటేనియా బ్రిటిషుసేనలవశమైనది

సిసిలీనుండి జర్మను సేనలు ఇటలీలోకి పోవుచున్నవి.

బ్రిటిషుమిత్రమండలి సంధిసూచనలు, బడాగ్లియో తటపటాయింపు

బ్రిటిషుమిత్రమండలివారు ఇటలీని పూర్తిగా లొంగవలసినదని కోరుచు, ఇటలీ ప్రయుద్ధము చేయకుండ మానుకొనుటకై కొన్నిసంధిసూచనలను చేసియుండిరిగదా! బడాగ్లియోగారు వాటివిషయములో సరియైనజవాబును యిచ్చినట్లింకను కానరాదు. బ్రిటిషుయుద్ధమంత్రివర్గము ఆగస్టు ౬ తేదిరాత్రి సమావేశమై ఆలోచించినట్లును ఇటలీ పూర్తిగా బ్రిటిషుమిత్రమండలికి లొంగవలెనను సూచనను ఏమాత్రము మార్చబోవునదికాదని తీర్మానించినట్లును ఒక సమాచారము వచ్చినది. బడాగ్లియోగారుకూడ బ్రిటిషుమిత్రమండలివారి సంధిసూచనలను ఒప్పుకొనకూడదను అభిప్రాయముతో నున్నట్లు కనిపించుచున్నది. అందువల్ల ఆగస్టు ౭ తేదిన ఆల్జియర్సు రేడియోలో బ్రిటిషుమిత్రమండలివారి సేనలు త్వరలో ఇటలీపైబడి యుద్ధము చేయనున్నవనియు బడాగ్లియోగారి ఆలస్యమునింక నెంతమాత్రము గాని సహించేదిలేదనియు, అప్పటికే జవాబుకై ౧౦ రోజులు నిరీక్షించుటయైనదనియు చెప్పబడినది. ఆగస్టు ౩ తేదిరాత్రి ఇదే రేడియో ద్వారా ఇప్పటికైన ఇటలీనుండి జర్మనులను పంపించి వేసినచో ఇటలీ వారు గౌరవముతో సంధిని చేసికొనగలుగుదురని యు, కాని అట్లు జరుగనందున బ్రిటిషు మిత్రమండలి వారివిమానములు త్వరలో ఇటలీపై దాడులను సాగించగలవనియు మరొక హెచ్చరిక చేయబడినది.

బ్రిటిషు మిత్రమండలికి స్వీడను, తుర్కీల ఆక్షేపణ

బ్రిటిషు, అమెరికా, రష్యాలు తటస్థదేశములకు గావించిన ఒక హెచ్చరికయందు యుద్ధము అనుగొప్ప నేరమునకు కారణభూతులైన ముసోలినీ వంటివారలకు ఏ తటస్థదేశముగాని ఆశ్రయమిచ్చుట బ్రిటిషు మిత్రమండలివారికి ఆక్షేపణీయమని తెలిపియుండిరిగదా! దానికి తుర్కీ ప్రభుత్వమువారు యివ్వదలచిన సమాధానమును వ్రాసి సిద్ధపరచినారు. ఆ సమాధానమును తుర్కీ అధ్యక్షులవారికి చూపించుటకై విదేశాంగమంత్రి ఇస్తాంబూలుకు పోయినాడు. అక్కడ ఆయన స్విట్జర్లాండు, పోర్చుగీసు రాజ్యముల రాయబారులతో కలిసి తటస్థదేశములన్నిటిపక్షమున బ్రిటిషుమిత్రమండలికి ఒక్కటే సమాధానము నిచ్చుటను గురించి ఆలోచించినారు. బ్రిటిషుమిత్రమండలివారి సూచనను ఒప్పుకొనుట స్వతంత్ర రాజ్యముగా తమకున్న హోదాకు భంగకరమని తుర్కీవారు తలచుచున్నారు.

బ్రిటిషుమిత్రమండలి వారిసూచనను స్విట్జర్లాండు అగ్రహముతో చదివి తమకదివరకు గానున్నదని భావించినది. కాబట్టి ఆసూచనను నిరాకరించవలెనని స్విట్జర్లాండు అభిప్రాయపడినది.

స్వీడను ఇంకొక విషయముకూడా గైకొనినది. యుద్ధసామగ్రులనుగాని, సేనలనుగాని నార్వేనుండిగాని నార్వేకుగాని స్వీడనుమీదుగా నడిపించుటకు అనుమతిని ఇచ్చుటకింకను స్వీడను నిశ్చయము చేసినది.

ఇటాలీయులను నిరాయుధులను చేయు యత్నము

జర్మనులు క్రీటులో ఇటాలీయన్ సేనలను నిరాయుధులనుగా చేయుచు వారలను తమవెంట యుండనిచ్చుచుండుటలేదట. ఒక యిటాలియను సైన్యదళమును జర్మనుసేనలు చుట్టుముట్టి దానిని నాశనము చేసినవట. ఉత్తరఇటలీలో పోవిప్రాంతములో ఇటాలియను సేనలను నిరాయుధులనుగా చేయుటకు జర్మనులు యత్నించినారు.

సిసిలీ యుద్ధము

ఇటీవల యుద్ధప్రసంగము గమనించెదము. కాటేనియా మీదుగా జర్మను సేనల రక్షణశ్రేణులపైన బ్రిటిషుసేన క్రొత్తదండయాత్రను ప్రారంభించెను, రముక్కా, రక్షణస్థానముండి ముందుకుపోయి, మిటాయిపోనడెస్సె వంటి పట్టణములను స్వాధీనపరచుకొని, కాటేనియా, సెంటప్పలను ఆక్రమించి అక్కడినుండి ఆగస్టు ౫ తేదిన కాటేనియాలో ప్రవేశించినవి. యటాకొండయొక్క దక్షిణపు చరియలమీద కాటేనియానుండి పదిమైళ్ళదూరమునందు పాటర్నోకూడ మిత్రమండలి వారివశమైనది. కాటేనియా సిసిలీలోనిగొప్ప ఓడరేవులలో రెండవది. మొదటిదగు పాలెర్మో ఇదివరలోనే మిత్రమండలివారి వశమైయుండెను. కాటేనియా చాలముఖ్యమైన రైలుబాటల కూడలిస్థానము, విమానాశ్రయముకూడనైయున్నది. ఈకాటేనియాఆక్రమణతో సిసిలీ యుద్ధము కడపటిరంగము ప్రారంభమగుచున్నది.

ఉత్తరసిసిలీలో అమెరికావారి సేనలు సాన్ స్టెఫానో, మిస్ట్రెట్టా, కాసెల్ డిటూసా, కాస్టెల్ డిలూసియో, మోట్టా, పెట్టినియో, ఆస్ప్ రో, నికోసియా, ట్రోయినా, కాపిజి, సెర్మి, కారోనియాలను ఆక్రమించినవి.

మధ్యసిసిలీలో కనడావారిసేనలు రెగల్బూటో అను ముఖ్యపట్టణమునుపట్టుకొని ఆగస్టు ౩ తేదిన ఏడ్రానోనుండి ౫మైళ్ళ దూరములో మాత్రమే యుండినవి.

అమెరికావారు ట్రోయినాయాక్రమించగానే జర్మనుసేనలు ఉత్తరశాఖయంతయు వెనుకకుమరలినది. ఇపుడుజర్మనుసేనలు టావోర్మినా, మెసీనాలబాటవెంటబడి పోవుచున్నవి. పోతూపోతూబాటలను, వంతెనలను ధ్వంసముచేసికొనుచు పోవుచున్నవి. బ్రిటిషునౌకలు ఆజర్మనుల పలాయనమార్గముపైన ఫిరంగులుకొట్టుచున్నవి. బ్రిటిషుసేనలిపుడు మెసీనాజలసంధికి రోడ్డుమీదుగా ౬౦ మైళ్ళ దూరానికిచేరియున్నవి. జర్మనుసేనలు యట్నాసి యిరుసంకలనుండు ముఖ్యస్థానములను వదలిపెట్టి యట్నాఉత్తరపుచరియలనుండి ఈశాన్యసిసిలీకిఅడ్డముగా క్రొత్తరక్షణస్థానముల నేర్పరచుకొనినవి. అసలుజర్మనుసేనలు ఇటలీదక్షిణపు కొసలోనికే పారిపోవుచున్నట్లు ఒకవార్తకూడవచ్చినది. ఇట్లు పారిపోవుజర్మనులను ఆటంకపరచుటకై సిసిలీ ఉత్తరమున అమెరికనులనౌకలు తిరుగుచున్నవి. బ్రిటిషువారినౌకలు సిసిలీతూర్పునుండి జర్మనులు పారిపోవుబాటపైఫిరంగులదెబ్బలనువేయుచున్నవి

రష్యా

రష్యాలో ఓరెల్‌రంగమందు రష్యనుసేనల పురోగమనమును నిరోధించుటకై జర్మనులుక్రొత్తసేనలనురప్పించి తీవ్రముకైన ప్రతిదాడులను ప్రారంభించగా రష్యనులునుక్రొత్తసహాయసేనలను రప్పించుకొని శత్రువులదాడిని వేసిరి. ఓరెల్ కుడత్తరమున ౨౦మైళ్ళదూరములోనుండు కూర్స్కాపట్టణమును రష్యనుండిపోవు పెద్దబాటకుపడమట ౧౨మైళ్ళదూరములోనుండు క్రోమీయున్ని, కుర్స్కనుండి ఓరెల్‌లో ప్రవేశించు రైలుబాటపై ఓరెల్‌కప్పుడు ౧౫నుండు సైనికస్థానమును ఆక్రమించిన రష్యనుసేనలు ఆగస్టు ౫తేదిన ఓరెల్ పట్టణములో ప్రవేశించినవి. ఈ ఓరెల్ ప్రదేశములో ఈక్రొత్తపోరాటము ఆరంభమైనప్పటినుండి రష్యనులు పట్టుకొనిన పట్టణములయొక్కయు గ్రామములయొక్కయు సంఖ్య [illegible]. ఖార్కోవుకు ౫౦ మైళ్ళఉత్తరమున [illegible] ముఖ్యస్థానమగు బెల్గొరోడును రష్యనులు పునరాక్రమించినారు.

[illegible]

చైనా

[illegible]

ఇతర యుద్ధరంగాలలో విశేషాలులేవు.

యుద్ధపరిస్థితులపై బెర్నార్డుషాగారి అభిప్రాయము

ఇపుడుయుద్ధపరిస్థితులనుగురించి జార్జి బెర్నార్డుషాగారు ఈక్రిందివిధముగా అభిప్రాయమిచ్చినారు:—

ముసోలినీ పతనమువల్ల యుద్ధము కొంచెము తొందరగా ముగియవచ్చునని నేననుకొందును. ఇపుడుఅక్కడఉన్నరాజు సులువుగాలొంగదీసికొనవచ్చును కాని హిట్లరుపోరాడుచునే యుండగలడు—అదిమాత్రము సందేహించవలదు.

దూరప్రాచ్యములో యుద్ధము ౧౯౪౦ వరకు జరుగుచుండగలదని మీఅమెరికను నౌకాధికారి చె.ఎనాడు—అమెరికామాత్రమే జపానునుగురించి శ్రద్ధవహించవలసియుండునని అభిప్రాయము తెలియజేయబడినది. అదిఅట్లుకానేకాదు. యూరపులో ఈపనిఅయిపోగానే అప్పుడేమగునో నాకేమాత్రము తోచుటలేదు. మనము దరముగూడాజపానీయులవైపు దృష్టినిసరల్చగలము.

కాని, మనమందరము అమెరికాయుకలిసి జపానుతో సంధిచేసికొననను, ఆసియావారు జపానీయులతో పోరాడుచునే యుండగలరు. ఆసియావారు ఎల్లప్పుడును జపానుతో పోరాడుచునేయుండగలరని మీరెరుగవలెను. పసిఫిక్ ప్రదేశపువారలందరునుకూడ వారలతో పోరాడగలరు.

"ఇపుడు ఉన్నవాస్తవమేమనగా, యుద్ధములకు కారణము మనుష్యులు తగవులకోరులగుటయే. తక్కిన కారణములన్నియు అముఖ్యములే. మనుష్యులు యుద్ధములుచేయుటను మానవలెనని మీ కోరికయైనచో, వారలతగవులకోరుతనమును మాన్పవలెను.

హిట్లరు తప్పుద్రోవనపడి పీడించినవాడు. ప్రతిపురుషుడును, ప్రతిస్త్రీయు రంపిండ్లవయస్సునాటినుండి లోలోపలదొంగయే.

అరబ్బిరాజ్యాల ఫెడరేషను

ఇపుడు ఈజిప్టుకు పోయియున్న ఇరాఖుప్రధాని ఈజిప్టుప్రధానితో ఈజిప్టు, ఇరాఖు, సిరియా, లెబనాన్, ట్రాన్సుజోర్డన్, సౌదిఅరేబియా రాజ్యములుకలిసి ఒక ఫెడరేషనుగాచేరి వ్యవహరించుటవలనగునేమోయనిఆలోచనలు చేయుచున్నారు.

గిరాడు, డీగాలు వివాదపరిష్కారము

ఉత్తరఆఫ్రికాలో ఫ్రెంచిజాతీయ విమోచనసంఘమునందు డిగాలు;గిరాడు గారలకు కలిగినవివాదము ఒకవిధముగ తెగిపోయినది. గిరాడుగారు ప్రధానసేనానిగనుండి సదరుసంఘము సైనికవిషయములనుగురించి ఆలోచనచేయునప్పుడు అధ్యక్షత వహింతురు. డిగాలుగారు రాజకీయవిషయముల చర్చలో అధ్యక్షులుగ నుందురు.

లవల్ మంత్రివర్గపు మార్పుల ఆలోచన

విషిఫ్రాన్సులో ప్రధానిలవల్ గారు మళ్లీతన మంత్రివర్గములో ఏవియోమార్పులను ఆలోచించుచున్నారట.

ముసోలిని కుటుంబప్రగతి

ఇప్పుడుముసోలినీని ఇదివరలో ఫాసిజంవిద్వేషులను ఉరితీయుటకు ఉపయోగించుచుండిన ఒక నోటకుచేర్చినట్లు ఒకపత్రికవిలేఖరి తెలిపినాడు. ముసోలినియొక్కభార్య కుమారుడగు విటోరియో, వితంతువులైన ఒకకోడలు, కుమారుడగు [illegible], అల్లుడగు కౌంటుసియానో, ఇతరులందరును అరెస్టుచేయబడినారు.

తటస్థదేశాలకు

అమెరికా, బ్రిటను, రష్యాల హెచ్చరిక

ముసోలినీ మున్నగువారలను యుద్ధమునేరమునకుపాల్పడినవారిగా భావించుచు వారలను తటస్థదేశములేవిగాని దగ్గరచేరనీయరాదని అమెరికా ప్రభుత్వమువారును బ్రిటిషు ప్రభుత్వమువారును, రష్యాప్రభుత్వమువారును పరస్పరా మోదములతో నొకహెచ్చరికను జేసినారు.

బంగ్లా విక్రయమునకు

హైదర్‌గూడాలో మిక్కిలిసొగసైన తోటతోచేర్చి 20బిగాలు వైశాల్యము. రెండంతస్తుల క్రొత్తబంగ్లా. అన్నివసతులుకలది.

విక్రయింపబడును.

మేనేజరు

కొత్త పెట్రోలుపంపు

సెంట్రల్ బ్యాంకుఎదుట

షాహెరాహె ఉస్మాని

ఉత్తమరకపు వాచీలు

విదేశములనుండి వాచీలు రాకపోయినను, చౌకగాయిస్తాము. 6సం॥ గ్యారంటీ క్రోమియం రిస్టువాచ్ రు.15/8గోల్డెన్ 16/8 లేడీ సైజు రు18రోల్డుగోల్డురు20. రెక్టాంగ్యులర్ రు25/6రోల్డుగోల్డు4మణులు 10సం॥గ్యారంటీరు27.ఉత్తమమైనది. రు30. 10 అణాలు పోస్టేజిప్రత్యేకము. 2ఆర్డర్లకుపోస్టేజిలేదు.ఉత్తరప్రత్యుత్తరములుఇంగ్లీషులో వ్రాయండి, కలకత్తా క్లాక్ కంపెనీ (sec 568) 15/1 జాయ్‌మిత్తర్ స్ట్రీట్ కలకత్తా.

CALCUTTA CLOCK Co.
[Sec-568] 15/1, Joy MitterSt. Calcutta

TRADE INDIA MARK
DEENA BANDHOO

దీనబంధు

కుట్టిన బట్టల వర్తకులు

క్రొత్తనమూనాలు, మంచిబట్టలుసరసమైనధరలకు కట్టికుట్టుకమువి నమ్మకముగాదొరుకును. పిల్లలకు పెద్దలకు అందరికిసరి పోవునవి కుట్టి ఎల్లప్పుడు సిద్ధముగానుంచబడును. శుద్ధఖాదీబట్టలో కుట్టినవికూడ దొరకును.

ప్రధానకార్యాలయము—గౌలిగూడ రామమందిరముయెదురుగా

బ్రాంచి—౧ సుల్తాన్‌బజారు ౨ సిద్దంబరుబజారు హైద్రాబాదు—దక్కన్.

Andhra

బసచేయుటకు

ది రాయల్ హోటల్

ఫోన్ నం 3162 హైదరాబాదు దక్కన్

Khan and Sons

ప్రతిరోజు ఒక ఆట మాత్రమే

సాయంకాలము 4-30 నుండి చూపబడును

నేటిరాత్రి! బ్రహ్మాండమైన విడుదల నేటిరాత్రి!!

లోకములో మహాభక్తుడుగా నెంచబడు పుండరీకుని జీవితమును ఈ చిత్రములో సవిస్తరముగా చూచి ఆనందించండి.

భక్తిరస ముట్టిపడు సముజ్వల చిత్రము చూచి ధన్యులుగండు

రాధాఫిలిం కంపెనీ వారి

పాండురంగ విఠల్

దర్శకుడు— బి. వి. రామానందం

తారాగణము— దాసరి కోటిరత్నము, పంచాంగం రామానుజాచారి, తుంగల చలపతిరావు, దొమ్మేటి సత్యనారాయణ, కాంతామణి, సత్యవతి మొదలగువారు

ప్రత్యేక ఆటలు—1, 17 ఆగస్టు, 43, రోజులలో మధ్యాహ్నము 1 గంటనుండి చూపబడును.

రాయల్ సినిమా సుల్తాన్ బజారు, హైదరాబాదు.

రేట్లు.—పురుషులకు రూ॥ 1-8-0, 1-0-0, అ॥ 10, 6, 4. స్త్రీలు.—అణాలు 10, 6, 4.

గోలకొండ పత్రిక

వృషభాను సం॥ శ్రావణ శు॥ ౮ సోమవారము

ధాన్యం పంటలే కావలెను.

గత సంవత్సరమునుండి హిందూస్థానమంతటను ఎక్కువ ధాన్యం పండించండి అను కేకలను వేయుచున్నారు. బ్రిటిషు ప్రభుత్వము దేశ సంస్థానాలవారున్నూ క్రొత్త భూములను, పోరంబోకులను, సేద్యానికిచ్చి అవస్థ పడినందున కొంతవరకు తిండిధాన్యం పంటల వృద్ధి కలిగింది అని అన్నారు. కాని మనం ఫలితాలను కొంత విచారింతము. బొంబాయిలో రేషన్ అయింది. కలకత్తా వీధులలో తిండిలేనివారు నేలపై రాలిపోయి ప్రాణాలు వదలుతున్నారట. అట్టి పీనుగలసంఖ్య ఎక్కువైందేమో వాటికి దహన ఖనన సంస్కారాలు మతాల అనుసరణముగా చేయుటకొక దళమును ఏర్పాటుచేసినారట. పీనుగలైనతర్వాత సంస్కారం చేయుటకంటె పీనుగలు కాకుండా సంస్కారంచేయుట కేమైన దళము నేర్పాటుచేసినారా? బెంగాలులో గ్రామాలలో తిండిలేక వేలకొలది జనులు కలకత్తాకువెళ్ళి మునిసిపల్ చెత్త డబ్బాలలో మెతుకులను ఏరి తింటున్నారట! అంతేకాదు పీనుగలనుకూడ తినేవారు కనబడినారట! ఇట్టి ఘోర వార్తలను ఈనాడు వినవలసి వచ్చెను. ఇవన్నీ తలచుకొని అందరున్నూ కాస్త హైదరాబాదు రాష్ట్రముపై దృష్టి నిలుపండి. మనం కలకత్తాతో పోల్చుకొన్నచో నందనవనంలో ఉన్నట్లుకాదా! మనకు బొంబాయిలోవలె ముద్దబియ్యం రూపాయికి సేరుదొరకుట లేదుకదా. మన నగరములో బొంబాయిలోవలె సరాసరి సగం రొట్టెలుకానా లేమైనా మూతపడెనా? ఇంచుమించు ఒకటి కూడా మూతబడలేదు. ఇట్లున్నను ధాన్యం లూటీలు, ధాన్యం హత్యలు కొన్ని ప్రాంతాలలో జరిగెనుకదా, దానికి కారకులైనవారెంత పశ్చాత్తప్తపడినను లోపములేదు. అయినదేమో అయినది. మన హైదరాబాదురాష్ట్రపు హద్దువరకు మన ప్రభుత్వమువారు మన నాయకులు ప్రజాసంస్థలు చేయుచున్న కృషినిగూర్చి మనము బాగా ప్రశంసించవలసినదే.

ప్రభుత్వమువారు ఎక్కువ ధాన్యం పండించుటకై కలిగించుచున్న సౌకర్యాలు చాలా బాగున్నవి. కాని వాటికి కొన్ని అపలక్షణాలు లేకుండా చూచుకోవలసియుండును. అదెట్లనగా- ప్రభుత్వాజ్ఞలను వెంటనే పరిపాలించు అధికారులుండవలెను. విత్తనం సప్లయి చేయుచుమంటిరికదా చేయుచున్నా అని ఒక తాలూకా ప్రజలు కోరితే విత్తనం కాలందాటిపోయినా జాడనే లేకపోయెనని మాపత్రికలో ఇటీవలనే వార్తను ప్రకటించితిమి అట్టి ఆలస్యం వలన ఎవరికీనష్టం. అందరికిన్నీ నష్టం. సర్కారీ కచ్చేరీలలో అంతస్థులన్నీ దాటి మిసల్‌బందీఅయ్యి వరుసగా మళ్ళీపై అంతస్థులనుండి క్రమక్రమముగా క్రిందికిదిగి గ్రామజనులవద్దకు చేరేసరికి వానకాలముపోయి ఎండకాలము వచ్చినట్లయితే తుదకు సికింద్రాబాదు వంకాయలుకూడ పండవు. గ్రామాలలో బీద రైతులకు వేరేలంచము, లేక ఇనాము, లేక కమీషన్ మొదలైనవివ్వలేరు, నాథలు. చప్రాసీలు, పటేలుపట్వారీలు, చిల్లరఅధికారులు, సేగేదార్లు మున్నగువారినుండి ఏమిన్ని కలుగకుండా విత్తనాలు, ఎరువు, తకావి, అందవలెను. ఇప్పుడు ప్రభుత్వమువారిచ్చిన పంటపంటబంధముగు ఆజ్ఞలు జాగీరు ఇలాకాలలో కూడా వర్తించునట్లు చూడవలెను.

ఇదే సందర్భములో ముందు సంవత్సరం ఇంకా యెక్కువ పంట పండించుటకును, నాగులనుండి రైతులకు విముక్తి కలుగుటకును ఈసంవత్సరమే ప్రతిగ్రామములో లేక [illegible] గ్రామముల పట్టీలలో ధాన్యం సహకార సంఘాలను స్థాపించవలెను.

పశువులు, వ్యవసాయమునకు మూలాధారము. అందులో ఎద్దులేముఖ్యము. ఈకారణముచేతనే గోహత్యకూడదనియు గోవులను ఎద్దులను తినకూడదనియు హిందువులు శాసించుకొనిరి. కాని ఇప్పుడు భారతదేశములో హిందువులు కానివారున్నూ హిందువులలో అంటరానితెగయున్నూ, బోయ చాకలి మంగలివంటి తెగలున్నూ గోమాంసము తినుచున్నవి. మిలిటరీకి గాను ఎద్దులను ఆవులను ప్రత్యేకముగా చంపుచున్నారని మొన్ననే శాసనసభలో రెండుమాటలు చర్చలుజరిగెను. ఈ రాష్ట్రములో ఆవులు ఎద్దులు వ్యవసాయానికి కరువైపోవుచున్నవి. విశేషముగా సాపాటుకే గద్వాల, ఆత్మకూరువంటి సంతలలో ఆవులు ఎద్దులు అమ్మకమగుచున్నవని మాకువార్తలువచ్చియుండెను. సాపాటుక్రింద పనికిరాని ముసలి పశువులు చెల్లుఅయితే పరవాలేదు కాని వ్యవసాయానికి పనికివచ్చునట్టి ఎద్దులు, పాలిచ్చు ఆవులు, సాపాటుకైనట్లయితే పశుసంపద యెట్లువృద్ధియగును. ఇప్పుడు యెద్దులుదొరకుట కష్టమైపోయినది. ఇదివరలో ౧౦౦ రూపాయలకు దొరికే ఎద్దు ౩౦౦ రూ. లకువగా దొరకుట అబద్ధము. ఏ రైతును విచారించినను ఇది రూఢికాగలదు. తిండిపంటలు ఎక్కువ పండించుటకై ప్రభుత్వమువారు చేసిన ఏర్పాట్లలో పశువులనుగురించిన ఏర్పాటేమియు లేదు. పెద్దరోగము, ముసరు రోగము, దొబ్బరోగము అను పేర్లతో వచ్చు రోగాలతో పశువులు ఊరూర కలరాలో చచ్చినట్లుగా పందులుపందలుగా చచ్చిపోవుచున్నవి. మందులవ్యయం చాలాయెక్కువ యని పశువుల వైద్యులు పశువులకు టీకాలు తీయుటలేదు. పెద్దరోగం తో ఒకపశువు చచ్చినను రూ. ౧౫౦ నుండి ౨౦౦ వరకు నష్టమగును. ఒక్క పసరము వ్యాధిలో కొద్దిభాగము వాడుటకో మందులకు కానివ్వయిచ్చుకొనగలదు [illegible] ఇచ్చేవారి పశువులకు టీకాలు [illegible] ప్రసన్నమును [illegible] పశువులు తిండికై [illegible] ఇప్పుడెన్ని నశించుచున్నవి. కాస్త విచారించుకొనవలెను. [illegible] అది చెప్పను [illegible] అన్నట్టుగానే [illegible] పూర్వమున్ని వసించుచుండెను? ఇప్పుడెన్ని? అని [illegible] గ్రామానికి వ్రాసి పట్టికతెప్పించి ముఖ్యముగా హైదరాబాదు, సికిందరాబాదు, బొల్లారం తిరుమలగిరి ఇత్యాది స్థలాలలోని పట్టీలనుకూడా తెప్పించుకొని తర్వాత కిం కర్తవ్యం? అని ఆలోచించుకొందురుగాక. పశువులసంఖ్య పెరుగుటకుమారుగా తగ్గిపోవుచున్నది. ఇట్లే పరిస్థితులుండిన పంట పండించేదెట్లు? పండించినను రైతునుండి అగ్గువగా దొరకుటెట్లు? రైతులుతిండిధాన్యాలనే పండింతురనుటయెట్లు? కలకత్తా గతిని చూచినతర్వాత హిందూస్థానమంతయు భయభ్రాంతమగుచున్నది.

మేము గతసంవత్సరమే మనదేశమునుండి సిలోనుకు ధాన్యం పంపించేకాలములో తనకుమాలిన ధర్మముంటుందా? మనదేశానికే తిండిలోపముండే సిలోనుకెందుకు పంపుతారని వ్రాస్తిమి? కాని మావంటివారిమాట యెవ్వరువింటారు. ఇప్పుడు కలకత్తాలో అనాథప్రేతసంస్కారాలు జరుగుచుండగా సిలోనుకు చీమకుట్టినట్లయినదా మరి. ఏమైనా ధాన్యము పంపినదా? చందాపంపినదా? ఎందుకు పంపుతుంది! అదేవిధముగా ఇకముందైనా మనదేశమునుండి ధాన్యాలు బయటిదేశాలకు పోకుంటేనే మనదేశం తిండిసమస్యను ఏదోవిధంగా పరిష్కరించుకోగలదు. మనదేశములో మొదలే తిండితక్కువ. బీదజనులు, కూటికిలేని దరిద్రులసంఖ్యయే యెక్కువ. అట్లున్నా అమెరీ మంత్రిపుంగవులు ఇండియాలో యెక్కువ తినేదానికి మొదలుపెట్టినారు అని అన్నారు. కలకత్తాలో ఎక్కువతిని అజీర్ణమై జనులు చస్తున్నారా? మీరు మామూలుగాతినే దానికంటే తక్కువ తినండయ్యా అని బెంగాలు మంత్రులు బోధచేయుచున్నారు. మనదేశసగటుఆయుర్దాయము [illegible] ఏండ్లు. తక్కువతింటే ఎంత ఆయుర్దాయము మిగులునో కాస్త జనపరిగణనశాఖవారులెంచెదాలు వేయరాదా? పరిస్థితులంతా ఇట్లు క్లిష్టముతో నిండియున్నవి. ప్రభుత్వమువారున్నూ ప్రజలున్నూ ఏకముఖముగా ఆలోచించి ఈ సమస్యను పరిష్కరించవలసి యుంటుంది. ఇది దినమూ చిక్కులతో నిండినదగుచున్నది.

మహాత్మా బహదూర్ ఖాన్

హైదరాబాదు స్వాతంత్ర్యదినోత్సవ సందర్భ కాలములో [illegible] సంఘమువారు కావించిన సభలో పండిత్ [illegible]చారి పేరుగారు ఉపన్యసించుచు ఇట్లనిరి. "మహాత్మా బహదూరు ఖాన్ ఖాన్ [illegible]గారుచేసినత్యాగము అసామాన్యమైనది-వారి త్యాగమునకై వారికి నా హృదయపూర్వకాభినందనాలు. వారు నవాబ్ బహద్దర్యార్ జంగు బహద్దరు గారు కారు. వారుమహాత్మాబహాదరుఖానుగారు. స్వాతంత్ర్యము ప్రతివానికెన్ని ప్రియము ఒకకోటియాబదిలక్షల ఈరాష్ట్రప్రజలు కలిసి స్వాతంత్ర్యదినాలు చేయవలెను."

* *

నిర్బంధితుల విడుదలండి

హైదరాబాదు నాయకులైన వైద్యా రామాచారి రామకృష్ణారావు, వెంకటరంగారెడ్డి, యం. రామచంద్రరావు, జనార్దనరావు, అంతా రామచంద్రరావు, తిర్మల్‌జీగార్లు ఈవిధంగా ప్రకటించినారు.

గతసంవత్సరం బ్రిటిష్‌ఇండియాలో అల్లరులుజరిగినప్పుడు హైదరాబాదులోకూడా కొందరినివిచారణలేకుండా నిర్బంధములో పెట్టినారు. ఇంకను వదలకపోయిరి. అక్కడ అల్లరులుజరిగినా ఈ రాష్ట్రములో జరుగలేదు. ఇట్టివాతావరణములో వారిని కానిర్బంధంమటుకు కారణమేమిన్ని కానరాదు. పైగా దేశస్థితిలో ఇప్పుడుతిండికరువైంది. దాన్ని పరిష్కరించుటకు శాంతవాతావరణం కావలెను. హైదరాబాదు ప్రభుత్వం వారు నిర్బంధితులవదలవలెనని కోరుచున్నాము.

... ...

స్టేటుగరల్ గైడ్సు మహబూబియా బాలికా స్కూలులో ౧౩,౧౪,౧౫ ఆగస్టుతేదులలో సాయం ౪-౩౦ నుండి యుద్ధనిధి సహాయానికై చిత్రపటాలు, లక్కీడిప్, ఫ్యాన్సీ మిఠాయి, ఇతరవస్తువులు అమ్మెదరు. లోపలికి ప్రవేశించేకెటు ౪ అణాలు.

ధాన్యం పంటలకు సౌకర్యాలు

హైదరాబాదుప్రభుత్వంవా రిట్లు ప్రకటించుచున్నారు.

౮౧౦ చెరువులమరమ్మతు ౧౭లక్షలు పెట్టిచేసినాము. పత్తిపేసేభూములలో ధాన్యంవేస్తే ఎకరాకు ౧ రూ॥ ఇస్తాము. కాని ఔరంగాబాదు, బీడు, పర్భని, ఆదిలాబాదు, గుల్బర్గా, రాయచూరు,బీదరుజిల్లాలకు ఇవ్వబడును. ౧౫౦,౦౦౦ ఎకరాలకు సరిపోవు మేలైనవరివిత్తనం పంచిపెట్టబడును. మేలైన జొన్నగోధుమ సెనగ విత్తనాలున్నూ సప్లయి చేయబడును - దిండి ప్రాజెక్టుక్రింద ప్రత్యేకసౌకర్యా లున్నవి. ఆర్మూరు తాలూకాకు తాబీనీరు నిజాంసాగరునుండి యివ్వబడును. లకనారం,రామప్ప, గణపురంచెరువుక్రింద తరీసేద్యము పెంచబడును-

కోయల్ సాగరు, చంద్రవాగు, ముసేరు, మానేరు ప్రాజెక్టులను పెంచుచేకట్టుటకు ప్రారంభించుచున్నారు.

పోరంబోకుభూములలో విస్తృసాగింతురు. చెరువుకంటలఅనుగులలోనంతా ఈయేడుసేద్యము చేసి పంటలుపండించుటకై రైతులకిచ్చుటకు తహసీల్దారులకు ఆజ్ఞలంపబడినవి ౨లక్షలరూ! విత్తనాలు ఎరువు రైతులకు సప్లయిచేయుటకు ప్రత్యేకింపబడినవి. ఇంకాఇట్టివి చాలాచేయుచున్నారు.

హైదరాబాదులో ఆహారసమస్య

ధాన్యం పంటలకు సౌకర్యాలు

ఇదికాక దిండీప్రాజెక్టుక్రింద ఉన్న భూములకు ౧౯౦౩-౦౪ చొప్పున పన్ను చెమిషన్ (మాఫి)ఇవ్వబడెను-దిండిప్రాజెక్టుక్రింద కేవలము ఆహారదినుసులే పండింపవలయుననియు, ఇతరపంటలుపండింపకూడదనియు ఆజ్ఞాపింపబడెను. వ్యవసాయశాఖవారు దిండీప్రాజెక్టుక్రింద సాగుచేయుచున్న రైతులకు విత్తనములను ఎరువును సరఫరా చేయుదురు.

కోటగిరిప్రాంతములో గోధుమపంట హెచ్చినది నిజాంసాగర్ ఆయకట్టులోకూడ వ్యవసాయముకానిభూములతో గోధుములు, జొన్నలు పండించే ఏర్పాట్లుజరుగుచున్నవి ఈ భూమి విస్తీర్ణము ౧౦వేల ఎకరము .

ఎల్లారెడ్డితాలూకాలోనున్న జెలాపురంచెరువు కు గండిపేయుచున్నది. చెరువులో రబ్బీపంట పండించుట వీలైనప్రకరము. ఈభూములను తేమువుకై పోనారంకాలువనీస్తు ఉపయోగమునకు తేబడుచున్నవి. ౧౯౪౫ఫ.వరకుగాని ఇది సాధ్యము కాదు

మధిరతాలూకాలో బెట్టపల్లిచెరువుక్రిందకూడ వరిపండింపబడును. వ్యవసాయశాఖవారు తకావి పద్ధతిపై రైతులకు విత్తనములు ఎరువు సరఫరా చేయుచున్నారు.

మనోల్‌తాలూకాలోనున్న సిరాళా చెరువుక్రిందనున్న ఆయకట్టును హెచ్చించుటకు ఒక కాలువను త్రవ్వుచున్నారు.

వ్యవసాయశాఖవారు దిండీప్రాజెక్టుక్రిందసాగుచేయుచున్న రైతులకు విత్తనము ఎరువు ఇచ్చుచున్నారు.

ఆదిలాబాదుజిల్లాలో మహసూరా అనవుల యందు వ్యవసాయము చేయు అవకాశములు శోధింపబడుచున్నవి.

ప్రశస్తమైన వరివిత్తనము పంచిపెట్టుటకై వడ్డీలేకుండ ౯లక్షలు మంజూరుచేయబడెను.

ఎరువులు వేసి ఫలసాయమును హెచ్చించుటకై రైతులకు వేరుసెనగపిండిని ఎరువుగానిచ్చుటకు వడ్డీలేకుండ ౪లక్షలరూపాయలు మంజూరు చేయబడెను.

వర్షింప భూమిని హెచ్చించుటకై క్రొత్తబావులనుత్రవ్వుటకును పాతబావులు మరమ్మతుజేయుటకును ౩లక్షలరూపాయలు తక్కావీ ఋణముల క్రింద ఇవ్వబడినవి.

గోధుమలు, జొన్నలు, పప్పుదినుసులు- వీటి ప్రశస్తమగు విత్తనములు పంచిపెట్టుటకొరకు తక్కావిపద్ధతిపై ౧౭లక్షల౨౦వేల రూపాయలు ఖర్చుపెట్టబడెను.

౧౯౨౫౦రూపాయలు చొప్పున ప్రాజెక్టులక్రింద తెల్లజొన్నగింజ పంటలకు మాఫి ఇవ్వబడును.

వ్యవసాయమునకు అనుకూలమైన సాగుగాని భూములు [illegible] అసలు పన్నులలో సగం రేటుపై రైతులకివ్వబడెను-ఈభూములలో ఆహారదినుసులుమాత్రమే పండించుట షరతు-

న. [illegible]

ఆసఫ్‌జాహీల సర్వమత సామ్యత

శుక్రవారమునాడు హైదరాబాదులోని మద్రసా నిజామియాలో స్మారకోపన్యాసమును శ్రీ భత్తారీనవాబుబహద్దరు గారిచ్చుచున్నట్లు సెలవిచ్చిరి.

హైదరాబాదు సర్వతోముఖాభివృద్ధిని పొందినది. దీనికికారణము మ.ఘ.వ. నిజాంగారిప్రజాప్రీతి. శ్రీవారివిద్యాప్రియత్వమువల్లనే రాష్ట్రములోనివారికి రాష్ట్రములోనే విద్యావకాశాలులభించినవి. విద్యపై ప్రభుత్వము ఏటేట ఎక్కువగా వ్యయముచేయుచున్నది. హిందూముస్లింఐక్యత ముఖ్యమైనది. ఆసఫ్‌జాహీవంశమువారు దానినిసదా పాలించుచువచ్చినారు. ఈస్కూలు అధికారులు ఇస్లాంబోధలను బాగానేర్చిన విద్యార్థులను సిద్ధముచేసిపంపవలెను" ఇదేసందర్భములో ఎచ్. ఎచ్. బీరారుయువరాజుగారు తమసందేశమంపిరి. "మ.ఘ.వ. ప్రభువుగారి ధర్మపరిపాలన ఫలితముగా దేశమంతటను కళలు విద్యలు వృద్ధిపొందినవి. ఫార్సీలోనిపరీక్షలకై బయటికిపోకుండా యిక్కడనేఅవిజరుగుటబాగని రెండేండ్లనాడు తెలిపితిని. ఆపని యిప్పుడుజరిగినందులకు నాకు చాలాసంతోషమైనది"

... ...

హైదరాబాదులో ౩౦,౩౧ జూలై తేదీలలో కన్నడసాహిత్య పరిషత్సభలు జరిగెను. మైసూరునుండి వెంకటేశఅయ్యంగారు ప్రత్యేకముగా వచ్చియుండిరి. ఆసందర్భములో విద్యామంత్రిగానున్న మెహదీయార్జంగుబ॥గారు ఇట్లు సెలవిచ్చిరి.

"ప్రతివానికిని విద్యాకళలను ఎరుగుట జన్మహక్కుకలదు. విద్యావ్యాప్తికి అన్నివిధాలా ప్రయత్నం చేయవలెను. మాతృభాషలో ప్రైమరీవిద్యను హై. ప్రభుత్వమువారు చెప్పించుచున్నారు- ప్రభుత్వమునకు కన్నడీ భాషపై ప్రత్యేకాభిమానమున్నది."

అయ్యంగారు కన్నడప్రాచీనతనుగురించి యుపన్యాసాలిచ్చిరి. కన్నడపాఠశాలలను [illegible]. హైదరాబాదురేడియోనుండికూడా ఒకయుపన్యాసమిచ్చిరి. అటుపై బెంగళూరుకు తిరిగివెళ్లిరి.

హైదరాబాదు మునిసిపాలిటీ సభ్యులు ప్రభుత్వము సఫాయీ ఆర్థికవిచారణకమిషనునుఏర్పాటుచేయుటను తీవ్రముగా ఖండించిరి పలువురు తీవ్రమైన యుపన్యాసాలిచ్చిరి. ప్రభుత్వము కమిషనును వాపసు తీసుకొనకుంటే మేము రాజీనామా లిచ్చుకొంటామని పలువురనిరి.

హైకోర్టు ప్రధానన్యాయమూర్తికి నవాబు బిరుదుదొరికినందుకు హైకోర్టులో వారి నభినందించిరి. వారిగౌరవార్థం మంగళవారం సెలవు. అదేవిధంగా అన్సారీగారికి నవాబుబిరుదుదొరికినందుకు పొలిటికల్ సెక్రటేరియటుకు ఒకదినం సెలవు.

మ.ఘ.వ, నిజాంగారు సోమవారంనాడు సికింద్రాబాదులో ఖా.బ. అహ్మదు అల్లావుద్దీన్‌గారి కూతురు వివాహసందర్భములో వారి సికింద్రాబాదు బంగ్లాకు వెళ్లిరి. ఖా.బ.గారి కుమారులు శ్రీవారికి స్వాగతమిచ్చిరి, ప్రత్యేకంఏర్పాట్లు చేయబడియుండెను.

... ...

లోకమాన్య తిలకుగారి ౨౩వసంవత్సర స్మారకదినమును హైదరాబాదునగరములో సుల్తాన్‌బజారులో పండిత వినాయకరావు విద్యాలంకారు గారి యధ్యక్షతలో శుక్రవారమునాడు జరిపిరి. తిర్మల్‌జీగారు తిలకుజీవితములో హిందూ ముస్లిం ఐక్యతకై ప్రయత్నించి కొంతవరకు విజయముపొందవలెనని తెలిపిరి. రామకృష్ణ ధూతగారు మాట్లాడుచు పూర్వములో తిలకుచనిపోయినప్పుడు తిలకుస్మారకనిధి వసూలుచేసియుండిరి. అది ౨౫౦౦౦ రూపాయాలది. దానిని ౫౦వేలవరకు వృద్ధిచేయవలెను అని చెప్పెను. ఇతరనాయకులు పలువురుపన్యసించిరి.

... ...

భద్రాచలమునకు సురక్షంపూర్ మధ్యన ౩౦ ఇప్పుడిదాకు ౧౯౪౫ఫ.సాదు సర్వమ్మ. చాంద్బురీపు, గురువుల [illegible] పెళ్లు [illegible] బాడిని [illegible] ప్రయత్నించిరట. ఆశేషము [illegible] నున్నది.

... ...

సావర్కరుగారికి

రూ ౧౦ వేల దక్షిణ

అహ్మదాబాదులో వీరసావర్కరుగారికి ౬౦వ జన్మదినోత్సవ సందర్భమున రూ ౧౦ వేలు దక్షిణయివ్వబడినది.

పేజీలు ౮౫౦ **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

మన ఆంధ్రులు తెరుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యిందున్నవి. కావుననే యిది సంపూర్ణభక్తవిజయము. హిందూదేశమంతయు తిరుగలేనివారును, అనేకభాష లెరుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును ఇదిచదివినచో భక్తియొక్క సంపూర్ణత తెలిసికొనగలరు. దళసరికాగితాలు. కాలికో బైండు రు. 6/-ముందేపంపు రైలు ఖర్చువీలుగా తెలుపువారికి ఖర్చులుభరించి పుస్తకమంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

సిరిసిల్ల తాలూకా

(స్వవి.) ౨౮-౧౦-౧౩౫౨ ఫ.

కాలమానము

నేను సిరిసిల్ల తాలూకాలో సామాన్యముగ అంత టను వృష్టికురిసినది. పునాసకేగండ్లు కాని వాని వివుంచిగనున్నవి. చెరువులలో కుంటలలో ఏటిట చూచిన స్వల్పంనీరు వచ్చినది మాగాణిలపుకార్తు లన్నిగడచినవి. ఆశ్లేషకార్తె సమీపించినను మా గాణిమొదలు లేదు. కాలువల క్రింది పొలాలుకొం డిమాత్రమే నేస్యముగుచున్నవి.

లక్ష్మీపురములో శ్రీ. భూపతిరెడ్డిగారు దిగ్బం ధనములో నుంచబడియున్నారు. పాలచిక్కి పో యినారు. బెట్టొబిబ్బెందట.

సుల్తాన్-అబాద్

కాలమానము

(ఒవి.) ౨౮-౧౦-౫౨ఫ.

సుల్తానాబాదు తాలూక కరీంనగర్ జిల్లాలోచేరి నది. మృగశిరారంభమునుండియే వర్షములు కురు యుటచే, రైతులు పునాసపైర్లనములు వెదజల్లిరి. పైరులు మధ్యస్థితిలోనున్నవి. పునర్వసు, పుష్యమి కార్తుల ప్రథమపాదములందు వరిపైరుకై నారుపో సిరి. వరిపైరునాటుటకై, అనుదినమగొప్పవర్షము నకై, రైతాంగము ఆకాశమువంక చూచుచున్నది

వివాహము

గతవారము, తహశీలుదారుగారికుమార్తె వివా హముజరిగెను శ్రీవారిఆతిథివర్గములో బంధువులు, మిత్రులు, స్థానిక ప్రముఖులేకాక వకీలుదారుమహా శయులుకూడా నుండిరి వీరు పిలువని పేరంటము లో చేరనవారుకారు. వీరికికూడ ప్రత్యేక ఆహ్వాన ముండెను. కేరిసహాయ, సర్ ఫరాలచేతసకదా పెండ్లికి సంబారములు సమకూర్చబడెను.

కరీంనగర్ జిల్లాలోచేరిన, మిగతఅదుతాలూకా లలో ఉన్నత, మాధ్యమిక పాఠశాలలుండె, మా తాలూకాలో ప్రాథమిక పాఠశాలయైన ఉన్నత స్థితియందు నడుపబడాలనందుకు మా తాలూకావాసు లకు పిహ్యయమగల నిరాదరణము కనబడు చున్నది.

దాదాపు పదిహేనుసంవత్సరములక్రితమే ఒక గ్రంథాలయము స్థానిక ప్రముఖులసహాయముచే స్థా పింపబడెను. ఆంధ్రులచేనడుపబడు ప్రతిడిద్యమ ము. ప్రథమమున త్వరితోత్సాహముచే నడుప బడుట సహజమేకదా! గత సంవత్సరమువరకు పైగ్రంథాలయము గాఢనిద్రావస్థ నొందియుండెను. కాని అదృష్టవశమున స్థానిక పాఠశాలోపాధ్యా యుడునగు శ్రీనాయుడుగారి భగీరథప్రయత్నము చె పునరుద్ధరింపబడుటయేకాక శరవేగముగ దిన దినాభివృద్ధిగాంచుచున్న యీగ్రంథాలయము స్థా నిక ప్రముఖుల దృష్టి నాకర్షించుచున్నందులకు ఆంధ్రభాషాభిమానము స్థానికులలో పురికొల్పిన శ్రీనాయుడుగారికి ధన్యవాదాలు.

అలంపూరు

(స్వవి॥)

పైరులు

ఇంతవరకు వేసిన పైరులన్నియు వాడుబట్టి నవి. కొన్ని చోట్ల ఎండిపోయినది. ఇంక రవిదందుకూడాకాకావర్షంరానిచో వేరుసెనగబుడ్డలు కూడా వాడిపోవును. రైతులుతల్లడిల్లిపోవుచున్నా రుధాన్యము సరిగా దొరుకక పోవుచున్నది. ప్రజా క్షోభమునకు అంతులేదు.

గోధుమలకంట్రోలు—మా తాలూకాలో గోధు మలకంట్రోలు పెట్టినారు. ఎవరుకూడా వర్తకు లుమనిషికి రెండుసేర్లకంటె ఎక్కువ అమ్మకూడ దనిఅమ్మినచో చాలాకా అగును. దీనికితోడు కొందరు కర్నూలునకు తీసికొనిపోయి అమ్ముకొను చున్నారు. ఇందుకై అలంపూరుతాలూకా గ్రామ వాసులు తమఇంటిఖర్చులకు కొని తీసికొనిపోవుచుం డేవారుకర్నూలుకు పోవుటాదేనని ఇంకను అలం పూరుపొలిమేర దాటకముందే వానిని నిర్బంధించే మనంపంచునావరాలు జరిగించుచుండమధ్యనైన తండు లుజరుగుచున్నవి. మనినానుగాలు జుట్టి నాలుగొప్ప ప్పటికి రెండుకేసులు ఇట్టిసజరిగినవి. ఒకటిని చా లాన్ చేసినారు.

ఇంకాకొన్ని విశేషాలు జరుగుచున్నవి. భాధ్యలవారు ధైర్యముచేసి పైఅధికారులకు తెలుప వలసుట అవసరము.

సర్కసు

రెండుమూడునాటికి సర్కసువచ్చునని టికెట్టుకొన్న ముప్పదిమందిలో పంపెట్టినారు. తహసీల్దారుగారు సర్కసు శ్రద్ధతో పనిచేయుచున్నారు. టికెట్లు గుసాల్లు రద్దుముగా జరుగుచున్నవి. సర్కసు కింతి నాటికి కూడారాలేదు. అసలువచ్చునో రా దో తెలియదు. డానప్పుడు పైగా టికెట్టుకలకుతిరి యిచ్చుట న్యాయమునకదా! అప్పినచో తెలుపు దును.

హరిజన పాఠశాల-

మహోపాధ్యాయుల డైరీ

జిబ్యాదు ౩-౧౧-౧౩౫౨ సం

హుజూరునగరులో దాదాపు (రా)మాసముల క్రితం కోటనారాయణగారు ఉదారబుద్ధితో హరి జనులకై స్థానికములో ఒకపాఠశాల నెలకొల్పి యున్నిరి. పాఠశాల ఉపాధ్యాయుని వేతనము నెలనెకిరుగిచ్చిరి. మధ్యకాలములో క్షామమే ర్పడి ద్రావ్యానముచేసినచందాలు వసూలు కాకేను కొంతకాలము నారాయణగారే పాఠశాలను నడి పేను-ఇంతలో మాదిరాజు రామకోటేశ్వరరావుగా రు మాజిల్లాపర్యటనకు వచ్చియుండిరి. అధ్యక్షుల వారిని నారాయణగారుఆహ్వానించి పాఠశాలచూ పించి ఒకవినతిపత్రము సమర్పించుకొనియుండెను అధ్యక్షులవెంట పులిజాలరంగారావుగారు యుండి రి. అధ్యక్షులవారు విద్యార్థులనుకొన్నిప్రశ్నలుఅడి గి సంతోషపడి ఒకరూపాయీ రంగారావుగారు ఐదురూపాయీలు పుస్తకములకొనుక్కొనమని ఇ చ్చి తాత్కాలికసమాధానము ఏదో చెప్పి వారి డైరీలోమట్టుకు పాఠశాలనుగురించి నోటుచేసుకొని స్థాయిసంఘములో ప్రవేశపెట్టి మా ఆంధ్రమహాస భక్రింద ఈపాఠశాలచేర్చుకొనే ప్రయత్నము చేస్తామని సెలవిచ్చియుండిరి- కాని ఇంతవరకు ఈవిషయమై కాలేదు ఈ పాఠశాలనుగురించి మా అధ్యక్షులవారు ప్రశ్నించినట్లు మాకేమాత్రము నమ్మకము లేదు. వారుకోటుచేసుకొన్నదైతే ఎక్క డపారవేసుకొన్నారో యేమో?

హరిజనులనుద్ధరించుట ఆంధ్రమహాసభవారిమ ఖ్యకర్తవ్యముకదా ఈపాఠశాల ఆగిపోనున్నందున దీనినుద్ధరించుటకై వారిని ప్రార్థించుచున్నాను.

బందిపోట్లతో యుద్ధము

ఆదిలాబాదుజిల్లాలో మాహోరుకోటఉన్నది- దానిని కొందరుడాకాలుచేసే బందిపోటుదొంగలు తమరాజధానిగా చేసుకొన్నారు అచ్చటినుండిదేశ మందటావ్యాపించుకొని జనులనుచంప, కొట్టిదోచి కొనిపోవుచుండిరి యీడేళ్లనుండి వారిచర్యలు వ్యాకసైనవికాని వారుపట్టుపడలేదు. పోలీసుతహ సీల్దారుకుచంపిరి- ఒకపోలీసుజవాను పావనిచంపి రి ఒకజాగీర్దారు మువధచేసిరి—పెద్దడాకాలు చేసి రి-సీనచువారిఆస్థావం జాడ పోలీసువారికి తెలిపి నారు దుపాకులతో సిబ్బందితో మాహోరుకోట ను ముట్టడించిరి దొంగలునూర్వా యుద్ధము జేసిరి, దొంగలలో యిద్దరుముగ్గురు చచ్చిరి. పోలీసువారి లోను ఒకరిద్దరుచచ్చిరి. పలువురికి గాయాలు తగి లెను. కొందరుదొంగలు పట్టుపడిరి, ఇంకాచాలా మందిసోకిక లేదట. వారిని వెదకుచున్నారట.

Ze Elle

ఉపాకర్మ నిర్ణయము

స్వభానునామసంవత్సర ఆషాఢ.శు. పూర్ణిమా,శనివారం గురుకృత్యాదోషము, శాఖాధిపతి నక్షత్రుడు శత్రుస్థానమైన సిహ్మరాశిగతుడైయుం డుటవల్ల శక్తిహీనుడగుటయు దోషము-

౨ శ్రావణ శు-పూర్ణిమా ఆదివారం గ్రహ ణదోషము.

౩ భాద్రపద, శు పూర్ణిమానాడు శుక్ర మౌఢ్యమూఢదోషము గనుక "కాలత్రయేపి దోష శ్చేచ్ఛావణ్యామేవ కారయేత్" యీ మూడు కాలములయందును దోషము సంభవించినను శ్రావణమాసములోనే ఉపాకర్మచేయవలయును వేదప్రమాణానుసారముగా, శ్రావణ శు- పూర్ణిమ ఆదివారమునాడే ప్రథమోపాకర్మ, ద్వితీయో పాకర్మ, ఇవిరెండుచేయవలయును. మధ్యాహ్నం ౩-ఘంటలలో గాకాండ ఋషితర్పణ, ఆజ్య హోమ, భోజనాదులుచేయవలయును మరునాడు గాయత్రిజపము చేయవలయును.

"ది ప్యాసింజర్సు కన్వీనియన్సు అసోషియేషన్"

